# గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో
# ముందస్తు అనుమతి తప్పనిసరి
## -రాచకొండ సిపి సుధీర్ బాబు



అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 27 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలు 27-11-2025 (మొదటి దశ), 30-11-2025 (రెండవ దశ) 03- 12-2025 (మూడవ దశ) తేదీలలో నిర్వహించడం జరుగుతుందని రాచకొం డ సిపి సుధీర్ బాబు తెలిపారు. ఈ క్రమంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడే ఉద్దేశ్యంతో రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు కొన్ని ఆంక్షలు విధించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం1348 ఫస్లీ (చట్టం నం. %×౩%) లోని సెక్షన్ 22 (1) (ఎ) నుండి (ఎఫ్), 22(2) (ఎ), (బి),22 (3) కింద లభించిన అధికారాన్ని ఉపయోగించి ఈ క్రింది నిషేధిత ఉత్తర్వులను జారీ చేస్తున్నారు. అందులో భాగంగా రాచకొండ పోలీస్

వివరాలు 5లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP






- శంషాబాద్ మండలంలో ప్రారంభమైన మొదటి రోజు నామినేషన్లు
- సర్పంచ్ పదవి కోసం 17, వార్డు సభ్యుల పదవి కోసం 31 నామినేషన్లు దాఖలు
- శంషాబాద్ మండలంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన శంషాబాద్ ఎంపీడీవో మున్ని

రాజేంద్రనగర్,నవంబర్ 27 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో మొదటి రోజు గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 21 గ్రామపంచాయతీల సర్పంచులకు గాను 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 190 వార్డు సభ్యులకు గాను 31 మంది నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం శంషాబాద్ మండలంలో ప్రారంభమైన మొదటి రోజు నామినేషన్లు ప్రక్రియను శంషాబాద్ మండల ఎంపీడీవో మున్ని పరిశీలించారు మొదటి రోజు నామినేషన్ వివరాలను వెల్లడిస్తూ సుల్తాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ -1, వార్డు సభ్యులకి 1,నానాజీపూర్ సర్పంచ్- 1, వార్డు సభ్యులకి-1,కాచారంలో వార్డు సభ్యునికి-1, పెద్ద షాపూర్ సర్పంచ్- 1, నర్ఖూడ సర్పంచ్-2, వార్డు సభ్యులకు-7, చౌదర్ గూడ సర్పంచ్- 3,వార్డు సభ్యులకు-8, కవ్వ గూడలో సర్పంచ్-1, వార్డు సభ్యులు-5,పాలమాకుల సర్పంచ్ -1,పెద్దతుప్పర సర్పంచ్-4, వార్డు సభ్యులు-4,ముచ్చింతల్ సర్పంచ్- 1,రామానుజపూర్ వార్డు సభ్యులు- 2,మల్కారం సర్పంచ్-2,వార్డు సభ్యులు- 2, నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు.






## ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలి

- నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలి
- జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణరెడ్డి

శంషాబాద్ మండలంలోని పెద్ద తుప్పర, మదన్ పల్లిలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించార

4లో..

## కూకట్ పల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా వై. నాగేందర్ గౌడ్ బాధ్యతలు



బాలానగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :కూకట్ పల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా వై. నాగేందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం నూతనంగా ఏర్పడిన కూకట్ పల్లి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీస్

2లో..

## బస్తీ సమగ్ర అభివృద్ధికి కృషి
# ఎమ్మెల్యే శ్రీగణేష్

వివరాలు 2లో..

బోయిన్ పల్లి నవంబర్ 27. (ప్రజా జ్యోతి): బస్తీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు , బస్తీల పర్యటనలో భాగంగా కంటోన్మెంట్ ఎమె మ్మెల్యే శ్రీగణేష్ గురువారం కంటోన్మెంట్ ఒకటవ వార్డు పరిధి లోని శివాలయం వీధి, పెన్షన్ లైన్ బస్తీలలో ఎలక్ట్రిసిటీ, శానిటేషన్, ఇంజనీరింగ్,తదితర కంటోన్మెంట్,ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంట బెట్టుకుని క్షేత్రస్థాయిలో పర్యటించారు, ఈ సందర్భంగా బస్తీ వాసులు ఎదుర్కొంటున్నసమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ క్రమం లో డ్రైనేజీ,



## కూకట్ పల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా వై. నాగేందర్ గౌడ్ బాధ్యతలు

### డ్రగ్స్, గంజాయి అమ్మినా, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు



**బాలానగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా వై. నాగేందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం నూతనంగా ఏర్పడిన కూకట్ పల్లి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన వై. నాగేందర్ గౌడ్ గతంలో నారాయణపేట ఎక్సైజ్ స్టేషన్లో విధులు నిర్వహించి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో డ్రగ్స్, గంజాయి వంటింటి ఎవరైనా అమ్మిన, విక్రయించిన వారిపై ఉక్కు పాదం మోపుతాం అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్తుకు బానిస కాకుండా ఇంట్లో యువకులు ఉంటే వారిపై ఒక కన్నేసి ఉండాలన్నారు. ప్రజలందరిని కలుపుకొని డ్రగ్స్ గంజాయి పూర్తిగా నిషేధించేలాగా చూస్తామని అన్నారు.

## దీక్ష దివాస్ పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో ఈనెల 29న చేపట్టనున్న దీక్ష దివాస్ పోస్టర్ ను గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో పోస్టర్ ను ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఈ దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో చైతన్య యాదవ్ ,మహేష్ హుడ్జి ,యశ్వంత్ కుమార్ , జాన్ మోన్స్ అనిల్ యాదవ్ , జిల్లా అక్షయ్ , అఖిల్ యాదవ్ , సూర్య , దుర్గ , డిలేశ్వర్ ,బాబీ తదితరులు పాల్గొన్నారు

## సూచి శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలి

### - కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :** సూచి శుభ్రత కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ లో నూతనంగా ప్రారంభమైన గుడివాడ అలంకార్ రెస్టారెంట్ యజమాని మిన్ను ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మిన్ను కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ ని నిర్వాహకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి జన సేన పార్టీ నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమగ్ర అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయిన్ పల్లి నవంబర్ 27. (ప్రజా జ్యోతి):** బస్తీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు , బస్తీల పర్యటనలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం కంటోన్మెంట్ ఒకటవ వార్డు పరిధిలోని శివాలయం వీధి, పెన్షన్ లైన్ బస్తీలలో ఎలక్ట్రిసిటీ, శానిటేషన్, ఇంజనీరింగ్,తదితర కంటోన్మెంట్,ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంట బెట్టుకుని క్షేత్రస్థాయిలో పర్యటించారు, ఈ సందర్బంగా బస్తీ వాసులు ఎదుర్కొంటున్నసమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ క్రమం లో డ్రైనేజీ, తాగునీరు, ఎలక్ట్రికల్, అంతర్గత రహదారులు తదితర సమస్యలను స్వయంగా పరిశీలించి సమస్య త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిధుల కొరత లేదని అధికారులు అంచనాలు రూపొందిస్తే కంటోన్మెంట్ బోర్డు నిధుల నుండి లేదా ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరు చేయిస్తానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సమృద్ధిగా నిధులు కేటాయిస్తున్నారని, కంటోన్మెంట్ బోర్డు మీటింగ్ లలో కూడా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రతి సమావేశంలో చెబుతున్నానని, ప్రజల సమస్యల పరిష్కారమే మొదటి ఎజెండాగా పనిచేస్తున్నానని తెలిపారు నిరంతరం ప్రజలలో ఉండి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే బస్తీ పర్యటనలను చేపడుతున్నానని, ఈ బస్తీ పర్యటనల ద్వారా సమస్యలను స్వయంగా పరిశీలిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, వార్డ్ అధ్యక్షుడు మారుతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మదుకర్, బలవంత్ రెడ్డి,సదానంద్, ,రాజు,గోమతి, వరదారాని,వరప్రసాద్, ముకేష్ యాదవ్, వందన, హరికృష్ణ, రామారావు,,తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులు గా తోటకూర వజ్రష్ యాదవ్ నియామకం

### - జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ తో కలిసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తాం
### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రష్ యాదవ్ ని వారి నివాసంలో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని పార్టీ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా పార్టీ ప్రతిష్ఠమైన ప్రజా వ్యూహాలతో ముందకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కెపిహెచ్బి డివిజన్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, బోయిన్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, ఫతేనగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ వేణి, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, ఐఎన్ టియూసి నాయకులు నరసింహ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకన్న, తూము కొండల్, జిబిన్, పవన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై వినతి పత్రం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో నూతన రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, పార్క్ అభివృద్ధి మరియు భూగర్భ డ్రైనేజ్ మరమ్మతులు చేయించాలని కార్పొరేటర్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం రాజగోపాల్, ఇంజనీరింగ్ విభాగం డి ఈ దామోదర్ రావు, జలమండలి మేనేజర్ భవ్య, విద్యుత్ శాఖ ఇమ్రాన్, మరియుకాలనీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు నారాయణరావు, రాజు, కమిటీ సభ్యులు సాయిబాబా, సుకుమార్, ఆంజనేయులు, శ్రీహరి రెడ్డి, కాలనీ పెద్దలు సుబ్బారావు, విజయ్ బాబు, రవీందర్ బాబు, మల్లేశ్వరరావు, రవీందర్ బాబు, మూర్తి, గుప్తా, యాదయ్య, శంకర్, ఇస్మాయిల్, సుగుణ లక్ష్మి, దయానంద్ యాదవ్, శంకర్ రావు మరియు తదితరులు ఉన్నారు.



# నేడు తాడ్బండ్ దేవాలయంలో హుండీ లెక్కింపు



**బోయినపల్లి, నవంబర్ 27(ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ తాడ్ బంద్ ఆంజనేయ స్వామి ఆలయంలో నేడు హుండీ ఆదాయం లెక్కించనున్నట్లు ఆలయ కార్యని ర్వాహణాధికారి నరేందర్ గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంట లకు సీసీ కెమెరాలు, పోలీసుల నిఘాలో దేవాలయశాఖ అధికారులు, సిబ్బంది, భక్తుల సమక్షంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేవాలయం ప్రభుత్వ దేవాదాయశాఖ ఆధీనంలో ఉందని భక్తులు విరాళాలు అందిం చాలంటే దేవాలయంలోని కార్యాలయంలో సంప్రదించి విరాళాలు అందజేసి ఖచ్చితంగా రశీదును పొందాలని కోరారు. కొంతమంది భక్తులను పక్కదారి పట్టిస్తూ దేవాలయానికి వచ్చే నిధులతో తమ జేబులు నింపుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందిందని అన్నారు. అలాంటి వారి వివరాలు తమ దృష్టికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా భక్తులు రసీదులు పొందకుండా ఎవరికి తమ విరాళాలు అందజేయ వద్దని, దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కార్యాలయంలో సంప్రదించి రశీదులు పొందాలని ఆలయ ఈఓ తెలిపారు.

# సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నవంబర్ 27(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంనిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ 23 వ డివిజన్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ గారితో మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి సీసీ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభమించిన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో( న్ ఎం సి) అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, న్ ఎం సి మహిళ అధ్యక్షురాలు శ్రీమతి కడియాల ఇందిరాగారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండలపు రమేష్ , గోలి శ్రీనివాస్ , గోలి విజయ లక్ష్మి, నవ్య , రాణి, అనుపమ, జ్యోతి, సతీష్ మరియు మహిళ కార్యకర్తలు , నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభమైన నామినేషన్ల పర్వం




**కేశంపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి )** కేశంపేట గ్రామ పంచాయతీల ఎన్నికల పర్వం మొదలు కావడంతో మండలంలోని 29 గ్రామపంచాయతీలు ఉండగా మొదటిరోజు సర్పంచ్ అభ్యర్థులు 24 నామినేషన్ దాఖలు చేసినట్లు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు అదేవిధంగా వార్డు సభ్యుల నామినేషన్లు ఏడు వచ్చినట్లు ఆయన తెలిపారు.

# బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 7వ ఉచిత వైద్య శిబిరం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 27(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలోదుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిలాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ వైద్య బృందం చే గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిలాపూర్లో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి ...ఉచిత మందులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నట్లు తెలిపారు. నేటి సమాజాని మెడికవర్ హాస్పిటల్ లాంటి సంస్థలు ఎంతో ఉపయోగకరమని సూచించారు. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు తన వంతు కృషి చేస్తున్నానని



తెలియజేశారు. అనంతరం ఉచిత వైద్య సేవలు అందించిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులకు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ రెడ్డీ , కావాలి గణేష్ , ప్రేమ్ కుమార్ , షఫీ , రాము యాదవ్ , గజా , లింగం గౌడ్ , ఎరువా ప్రదీప్ రెడ్డీ, సతీష్ రెడ్డీ, వినోద్ రెడ్డీ, సుధీర్ రెడ్డీ, నవీన్ రెడ్డీ, ప్రదీప్ రెడ్డీ, పులి రాజా కోటి, జోసెఫ్ రెడ్డీ, బాలరాజ్ రెడ్డి, అశోక్ రెడ్డీ, జైపాల్ రెడ్డి,కాలనీ వాసులు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పేస్-2లో నివసిస్తున్న పేద ప్రజల పై అధికారుల కక్షసాధింపు తగదు

### -కె. యేసు రత్నం సిపిఐ రాష్ట్ర నాయకులు.లిల బలహీనల పై బలవంతుల దౌర్జన్యం నశించాలి.




**కుత్బుల్లాపూర్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ పేస్ –2లో నివసిస్తున్న పేద ప్రజలను కొంత కాలంగా ప్రక్కనే వున్న కాలనీ అధ్యక్షులు పిర్యాదుల పేరుతో అనేక రకాలుగా వారిని ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురించేస్తున్నారు అన్ని సిపిఐ ఆధ్వర్యంలో ఇందిరమ్మ పేస్ – 2 సందర్శించడం జరిగింది. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శామ్ సుందర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం, బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బలహీనల పై బలవంతులు బలప్రయోగం చేయడం సారి కాదు అన్ని సూచించారు. పదే పదే రోడ్డులను వెడల్పు చేస్తున్నాము అనే నేపంతో అధికారులు పేద ప్రజల పై దౌర్జన్యం చేస్తున్నారు అన్ని, నిన్న కొంత మంది అధికారులు రోడ్డు వెడల్పు చేస్తున్నాము అన్ని రోడ్డు ప్రక్కన వున్న ఒక టైలర్ డబ్బా వేసుకొని చాలా కాలంగా స్థానికుల బట్టలు కొడుతున్నాడు. నిన్న ఏ వ్యక్తి డబ్బాను తొలగించారు. ఆది పూర్తిగా అన్యాయం అన్ని వారు ఖండించారు. అలాగే కేవలం ఇందిరమ్మ పేస్ –2 రోడ్డు వెడల్పు చేయడమే కాకుండా ఇక్కడ అయితే రోడ్డు ఆక్రమిచ్చారో అక్కడ తొలగించాలి. కానీ కేవలం పేద ప్రజలవి మాత్రమే తొలగిస్తాము అంటే పేద అన్యాయం చేస్తాము అంటే సిపిఐ పార్టీ సేవించదు అన్ని వారు గుర్తు చేస్తారు. అలాగే ఇందిరమ్మ పేస్ – 2 పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తుంది అన్ని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, కుమార్, తులసి, చంద్రవతి, వెంకటేష్, లక్ష్మి, చందు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాపురం శ్రీ ఆంజనేయ నవగ్రహ దేవాలయంలో పవిత్ర పూజలు

### - విగ్రహాల స్థాపనకు దాతలు ముందుకు రావడం అభినందనీయము జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, నవంబర్ 27. (ప్రజా జ్యోతి):**సీతారాపురం సాయిబాబా కాలనీ కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డులోని గురువారం శ్రీ వీరాంజనేయ శివపంచాయతన ఆదిత్య నవగ్రహ దేవాలయంలో స్వాగతతోరణం, దేవత మూర్తుల స్థాపన పూజ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెంచే విధంగా ఆలయాన్ని అభివృద్ధి పరచి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించడం



అభినందనీయము. ఆలయాలు ఆధ్యాత్మికత, భక్తి, ఐక్యతలను పెంపొందిస్తాయి. విగ్రహాల స్థాపనకు దాతలు ముందుకు రావడం ప్రశంసనీయమైన విషయం అన్నారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్ రావు, పురుషోత్తం, సాయిబాబా యాదవ్, మనోహర్ రావు, రాజేందర్, శంకర్ గౌడ్, ప్రకాశ్, సంగీత, నాగభూషణం, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# మల్కారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కొత్త యాదగిరి రెడ్డి నామినేషన్ దాఖలు



**రాజేంద్రనగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది దీనిలో భాగంగానే గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా కొత్త యాదగిరి రెడ్డి మొదటి సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజల మద్దతుతో మరోసారి సర్పంచిగా గెలవడం ఖాయమన్నారు. గత ఐదేళ్లు సర్పంచ్ గా ఉండి మల్కారం గ్రామ ని అన్ని విధాల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా పైపులైన్లు వేయడం, స్మశాన వాటిక నిర్మాణం, పాఠశాల అదనపు తరగతుల నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నాను అన్నారు. మరోసారి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు.

# నర్కుడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నానవాళ్ళ కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు



**రాజేంద్రనగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో గురువారం నర్కుడ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ మద్దతుతో నానవాళ్ళ కుమార్ యాదవ్ గ్రామపంచాయతీలో మొదటి సెట్ నామినేషన్ పత్రాలను మాజీ సర్పంచ్ సునిగంటి సిద్ధులు తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్కుడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గత 10 సంవత్సరాలుగా బిజెపి మద్దతు తెలిపిన అభ్యర్థి సర్పంచిగా గెలిచాడని మూడోసారి కూడా గ్రామంలోని ప్రతి ఒక్క రి సహకారంతో భారీ మోజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరయాంజాల్ లో వైభవంగా అయ్యప్ప పదునెట్టంబడి మహా పడిపూజ

## - హాజరైన రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబెర్ జైపాల్ రెడ్డి

**శామీర్ పేట్, నవంబర్ 27,(ప్రజాజ్యోతి)** కలియుగ ప్రత్యక్ష దైవం, హరిహరుల ముద్దుల తనయుడు, అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మహా పడిపూజ దేవర యాంజాల్ లో వైభవంగా జరిగింది. గురువారం మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీలోని దేవర యాంజాల్ లో ఎల్లమ్మ గుడి వద్ద నాగేష్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పడిపూజలో భాగంగా మొదటగా గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ ఆ తదుపరి అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం, పసుపు,కుంకుమ, చందన భస్మ అభిషేకం, వివిధ పళ్ళ రసాల అభిషేకం జరిపారు. ఆ తదుపరి పడి పాటతో పడిపూజ చేపట్టారు. ఈ పూజాదికాలల్లో అయ్యప్ప భక్తి సంకీర్తనలు ఆలపిస్తూ, శరణు ఘోషలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. చివరగా పడిపూజకు అయ్యప్ప స్వాములతో పాటు సాధారణ భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాద స్వీకరించారు. ఆ తర్వాత పూజలకు హాజరైన అయ్యప్ప స్వామి భక్తులకు, మాలదరణ స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ



మెంబర్, తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కొమరవెల్లి మల్లన్న ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ప్రవీణ్ యాదవ్



**సికింద్రాబాద్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)**సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం కమిటీ ఉత్సవ సభ్యుడుగా హైదరాబాద్ కవాడిగూడ కు చెందిన నాయకుడు పయ్యావుల ప్రవీణ్ కుమార్ యాదవ్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఉత్సవ కమిటీ సభ్యుడి గా పని చేసి, రెండవ సారి కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడిగా నియామకమైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెలువలతో ఆయన నివాసం వద్ద సందడి పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూయాదవుల ఇలవేల్పు అయిన మల్లన్న కు సేవ చేసే అదృష్టం రావడం సంతోషంగా ఉందని, తనకు ఈ అవకాశం రావడానికి ప్రోత్సహించిన జనగామ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోమూరి ప్రతాప్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. నిస్వార్థంగా కొమరెల్లి మల్లన్నకు సేవలు చేస్తానని ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించి కృషి చేస్తానని అన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు అనుమతి తప్పనిసరి

## - రాచకొండ సిపి సుధీర్ బాబు

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 27 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలు 27-11-2025 (మొదటి దశ), 30-11-2025 (రెండవ దశ) 03- 12-2025 (మూడవ దశ) తేదీలలో నిర్వహించడం జరుగుతుందని రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు. ఈ క్రమంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడే ఉద్దేశ్యంతో రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు కొన్ని ఆంక్షలు విధించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం1348 ఫస్లీ (చట్టం నం. %×శ%)లోని సెక్షన్ 22(1)(ఎ)నుండి (ఎఫ్), 22(2)(ఎ), (బి),22(3)కింద లభించిన అధికారాన్ని ఉపయోగించి ఈ క్రింది నిషేధిత ఉత్తర్వులను జారీ చేస్తున్నారు. అందులో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సమావేశాలు,ఊరేగింపులు నిర్వహించడాన్ని నిషేధించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం 1348 ఫస్లీ (చట్టం నం. %×శ%) కింద ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహిస్తారని ప్రజలకు తెలియజేశారు. ఈ ఉత్తర్వులు 25-11-2025 నుండి మొదలుకొని గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు నిబంధనలు అమలులో ఉంటాయని సుధీర్ బాబు తెలిపారు.



# టెలికాం కాలనీ ఇందిరానగర్‌లో గణపతి హెూమం మహా పడి పూజలు ఘనంగా



**బోయిన్‌పల్లి, నవంబర్ 27. (ప్రజా జ్యోతి):**బోయిన్‌పల్లి టెలికాం కాలనీ ఇందిరానగర్‌లో గురుస్వామి గుజ్జులా విజయ్ కుమార్, హరీష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం గణపతి హెూమం, మహా పడి పూజ, మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీనస్సులు పొందారు. సామూహిక భజనలు, హరినామసంకీర్తనలతో ప్రాంతమంతా భక్తిరసంతో నిండిపోయింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్టీవో అధికారులు, ఏపీ% -%తెలంగాణ టెక్స్ట్ లైట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన మిత్రబృందానికి విజయ్ కుమార్ గురుస్వామి ,హరీష్,రవి వరాల కృతజ్ఞతలు తెలిపారు.

# ఫంక్షన్ హాల్ కు 200 కుర్చీల అందజేత

## - అందజేసిన బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి

**చేవెళ్ల నవంబర్ 27(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ వార్డులో మల్గారి లక్ష్మి భాగ్యమ్మ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ కు మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి కుమారుడు బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి 200 కుర్చీలను అందజేశారు. కుర్చీలు అందజేసిన డాక్టర్ వైభవ్ రెడ్డిని రామన్నగూడ గ్రామ యువకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ నడిమొల్ల శంకర్, రామన్న గూడ బిజెపి అధ్యక్షులు పెద్దోళ్ల కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి అశోక్ గణేష్ అల్లాడ అభిషేక రెడ్డి సుధాకర్, రవి, నాగరాజు, శ్రీశైలం, లక్కీ శ్రీకాంత్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



# పిజెటిఎయులో ఈ నెల 28,29 తేదీల్లో డిగ్రీ కోర్సులకి తుది కౌన్సిలింగ్

**రైతు కోటాలో ఖాళీ గా ఉన్న సుమారు 22 సీట్లు**

**రైతు కూలీల కోటా లో ఖాళీ గా ఉన్న సుమారు 40 సీట్లకి 28 వ తేదీ న కౌన్సిలింగ్**

**రాజేంద్రనగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** 2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ రెగ్యులర్ డిగ్రీ, స్పెషల్ కోటా యూజీ కోర్సులలో ప్రవేశాలకు చివరి దశ కౌన్సిలింగ్ ఈనెల 28 వ తేదీ (శుక్రవారం) ఉదయం 10 గంటలకు నిర్వహించ నున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఒక ప్రకటన లో తెలిపింది. రైతు కోటా లో సుమారు 22 సీట్లు, రైతు కూలీ ల కోటా లో సుమారు 40 సీట్లు ఖాళీ గా ఉన్నాయని వాటిని ఈ కౌన్సిలింగ్ ద్వారానే భర్తీ చేయనున్నట్లు విశ్వ విద్యాలయం పేర్కొంది. తల్లితండ్రులు, విద్యార్థులు కేటగిరీల వారీ గా సీట్ల వివరాలు ని వెబ్సైటు లో చూసి కౌన్సిలింగ్ కి హాజరు కావాల్సింది గా విశ్వ విద్యాలయం సూచించింది. అదేవిధంగా నవంబర్ 29 వ తేదీ (శనివారం) మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బి. టెక్ (ఫుడ్ టెక్నాలజీ), బి. టెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్),బీఎస్సీ (ఆనర్స్), కమ్యూనిటీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి వాక్-ఇన్-కౌన్సిలింగ్ జరగనుందని విశ్వవిద్యాలయం ఒక ప్రకటన లో తెలిపింది. ఈ రెండు కౌన్సిలింగ్ లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నే జరగనున్నాయి. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, వెబ్ సైట్ లో పేర్కొన్న రుసుముతో కౌన్సిలింగ్ కు హాజరుకావాలనీ, పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.pjtau.edu.in లో చూడవచ్చని విశ్వ విద్యాలయం ఆ ప్రకటన లో తెలియజేశారు.

## పాలమాకుల సర్పంచ్ అభ్యర్థిగా రవి నాయక్ నామినేషన్ దాఖలు



**రాజేంద్రనగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన రవి నాయక్ తన మొదటి సెట్ నామినేషన్ పాత్రాలను పాలమాకుల గ్రామపంచాయతీలో నిర్వహించిన నామినేషన్ సెంటర్లో రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను గతంలో గ్రామ సర్పంచిగా, ఎంపిటిసి గా పనిచేసిన అనుభవం ఉందని మరోసారి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలోని పెద్దల, యువకుల, మహిళల మద్దతు తనకు సంపూర్ణంగా ఉందని మరోసారి సర్పంచిగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీ కోదండరామ చంద్రమౌళీశ్వర ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 27 (ప్రజాజ్యోతి)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ లక్ష్మీ మెగా టౌన్ షిప్ లో నూతనంగా నిర్మించబోయే శ్రీ కోదండ రామచంద్రమౌళీశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ధనరాజ్ గౌడ్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం ఓబీసీ చైర్మన్ సుబ్బురు పాండు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మల్చలం లక్ష్మిలింగం నామినేషన్ దాఖలు



**రాజేంద్రనగర్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడా గ్రామంలో గ్రామపంచాయతీ కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన మల్చలం లక్ష్మీలింగం గురువారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తనకు సంపూర్ణంగా ఉందని తాను గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, కుమార్, జయమ్మ, మహేష్, మల్లేష్, సిద్ధు, రాజు, బిక్షపతి, ఆంజనేయులు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

**- జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాష్**

**- కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాల్య వివాహాలపై నిర్మూలనపై అవగాహన**







**చేవెళ్ల నవంబర్ 27(ప్రజా జ్యోతి):** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలుంటాయని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాష్ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ... బాలికలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేస్తే తల్లిదండ్రులు పెళ్లికి సహకరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత అమ్మాయికి పెళ్లి చేయాలన్నారు. బాల్య వివాహాలు జరిపితే లక్ష రూపాయలు జరిమాణం రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు బాల్యవిహాలు జరగకుండా చూడాలన్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పారిజాత, సృజన పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

# శంషాబాద్ మండలంలో ప్రారంభమైన మొదటి రోజు నామినేషన్లు

**- సర్పంచ్ పదవి కోసం 17, వార్డు సభ్యుల పదవి కోసం 31 నామినేషన్లు దాఖలు**

**- శంషాబాద్ మండలంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన శంషాబాద్ ఎంపీడీవో మున్ని**





**రాజేంద్రనగర్,నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో మొదటి రోజు గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 21 గ్రామపంచాయతీల సర్పంచులకు గాను 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 190 వార్డు సభ్యులకు గాను 31 మంది నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం శంషాబాద్ మండలంలో ప్రారంభమైన మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియను శంషాబాద్ మండల ఎంపీడీవో మున్ని పరిశీలించారు మొదటి రోజు నామినేషన్ వివరాలను వెల్లడిస్తూ సుల్తాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ -1, వార్డు సభ్యులకి 1,నానాజీపూర్ సర్పంచ్- 1, వార్డు సభ్యులకి-1,కాచారంలో వార్డు సభ్యునికి-1, పెద్ద షాపూర్ సర్పంచ్- 1, నర్కూడ సర్పంచ్-2, వార్డు సభ్యులకు-7, చౌదర్ గూడ సర్పంచ్- 3,వార్డు సభ్యులకు-8, కవ్వ గూడలో సర్పంచ్-1, వార్డు సభ్యులు-5,పాలమాకుల సర్పంచ్ -1,పెద్దతుప్పర సర్పంచ్-4, వార్డు సభ్యులు-4,ముచ్చింతల్ సర్పంచ్- 1,రామానుజపూర్ వార్డు సభ్యులు- 2,మల్కారం సర్పంచ్- 2,వార్డు సభ్యులు- 2, నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు.

# చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



**పరిగి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గురువారం పూడూరు మండలం చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా, ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను, సిబ్బంది విధుల నిర్వహణను, రికార్డుల నిర్వహణను, అలాగే పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్ గదుల వంటి వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ చరిత్ర, పరిధికి సంబంధించిన వివరాలను, గతంలో అలాగే ఇప్పటి వరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్యను, ప్రస్తుతం విచారణలో ఉన్నవి అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి గురించి స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో సానుభూతితో వ్యవహరించి, వారి సమ్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల విచారణలో నాణ్యత పాటించి, నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, మహిళలు అలాగే బాలికలకు సంబంధించిన కేసులు, ఇతర గ్రేవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలైన దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించి పెట్టుకోవాలని తెలిపారు. సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్గోముల్ ఎస్.ఐ. భరత్ కుమార్ రెడ్డి తోపాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# చెరువులో పడి వ్యక్తి మృతి



**యాలాల్ నవంబర్ 27 ప్రజాజ్యోతి** చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన యాలాల మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యాలల మండల కేంద్రానికి చెందిన గుదిగే బాలకృష్ణ బుధవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో వడ్ల కళ్ళము దగ్గరికి వెళ్తున్న అని చెప్పి తెల్లవారి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతకగా ఎక్కడ కనిపించలేదన్నారు. పర్ది కుంట సమీపంలో సెల్ఫోన్ బట్టలు లభించడంతో వాటిని బాలకృష్ణకు చెందినవిగా కుటుంబ సభ్యులు గుర్తించారన్నారు. చెరువులో బాలకృష్ణ శవం లభ్యం కాగా అతని కాళ్ళకు చేపల వల చుట్టుకొని ఉందన్నారు. చేపల కోసం గుంటలోకి దిగిన బాలకృష్ణ కాళ్ళకు చేపలు వల చుట్టుకోవడంతో అతను బయటికి రాలేక లోతు ఎక్కువగా ఉండటం వల్ల మునిగి చనిపోయినట్లు తెలుస్తుంది అన్నారు. మృతుని భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు.

# పంచాయతీ పోరు.. తొలివిడత నామినేషన్ల పర్వం షురూ..



**యాలాల్ నవంబర్ 27 ప్రజాజ్యోతి** తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంభమైంది. ఇవాళ తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. యాలాల మండల కేంద్రంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని డిప్యూటీ ట్రైని కలెక్టర్ చంద్ర కిరణ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నేటి నుంచి ఈనెల 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తునట్లు తెలిపారు. ఈనెల 30న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు డిసెంబర్ 3వ తేదీ వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. డిసెంబర్ 11వ తేదీన తొలి విడతలో మండల పరిధిలోని 39 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు, 318 వార్డులకు, ఎన్నికలు జరగుతాయన్నారు. యాలాల సర్పంచ్ అభ్యర్థిగా సిద్రాల శ్యాం ప్రసాద్ తన నామినేషన్ సమర్పించారు. యాలాల మండల వ్యాప్తంగా సర్పంచ్ స్థానాలకు 29 నామినేషన్లు దాఖలు కాగా, వార్డు మెంబర్ స్థానాలకు 15 నామినేషన్లు దాఖలయ్యాయి.

# మొబైల్ యాప్ ద్వారా ఓటర్ స్లిప్పులను పొందవచ్చు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కమితినపు**



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(ప్రజా జ్యోతి):** టిఇ పోల్ మొబైల్ యాప్ ద్వారా కావలసిన సమాచారాన్ని పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా ఓటర్ యొక్క ఓటర్ స్లిప్ ను పొందవచ్చునని ఆయన తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వివరాలను కూడా యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని అదేవిధంగా ఎన్నికలకు సంబ ంధించి ఏవైనా ఫిర్యాదును కూడా యాప్ ద్వారా తెలియచేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# నోడల్ అధికారులు పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి

**- సాధారణ ఎన్నికల పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష**

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్27(ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తు ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్ పి లతో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు ,ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు గురువారం నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా ఆర్వోలు,ఏ ఆర్ ఓ లు,పి ఓ ,ఏ పి ఓ లకు, జోనల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని , నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్ ,ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ,బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి చూడాలన్నారు. ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దని,ఎన్నికల పట్ల




ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునఃచరణ చేసుకోని ఎన్నికల నియమ ,నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్ పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లా లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 912 , అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 922 గుర్తించామని,క్లస్టర్ వారిగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో ఎక్స్పెండిచర్ అబ్సర్వర్ మనోహర రాజు, తాండూర్ సుబ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ ఓ మంగీ లాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో మైనార్టీలకు అవకాశం కల్పించాలి: ఎస్ఎం. గౌసన్, మైనారిటీ నాయకులు,



**కొడంగల్ నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గ పరిధిలో కేటాయించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో అభ్యర్థులుగా పోటీ చేసేందుకు మైనారిటీలకు అవకాశం కల్పించాలి. స్థానిక ఎలక్షన్‌లో అభ్యర్థులగా పోటీ చేసేం దుకు అవకాశం కల్పించాలని మైనార్టీ నాయకుడు ఎస్ఎం గౌసన్ కోరుతూ మైనా రిటీ లు వివిధ పార్టీలకు ప్రచారంలో ఓట్లు రాబట్టడంలో కష్టపడి పనిచేస్తూ పార్టీ తరపున సేవా కార్యక్రమాల్లో, ప్రచార కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. పార్టీ ఎప్ప టికైనా మమ్మల్ని గుర్తించి ఉన్నత స్థాయిలకు చేకూరుస్తుందనే నమ్మకంతో మైనారిటీ సోదరులు పార్టీలలో పనిచేస్తున్నారు. అటు నామినేట్ పోస్టులకు కానీ ఏ పదవి కూడా ఇంత వరకు దరి చేరలేదు, స్థానిక ఎలక్షన్‌లో మైనారిటీ లు పోటీలో ఉండేందుకు సిద్ధంగా ఉన్నారన్నారురాజకీయ పార్టీలకు కొన్నేళ్లుగా కార్యకర్తలుగా కష్టపడి పనిచేస్తూ సీని యర్లుగా గుర్తింపు తెచ్చుకున్న కూడా అధిష్టానం గుర్తించలేకపో పోతున్నారని. నామినేటెడ్ పోస్టులు కూడా వారికి కేటాయించకపోవడంతో మైనార్టీలు నిరుత్సాహంతో ఉన్నా రని వాపోయారు . స్థానిక ఎలక్షన్లో కూడా రాజకీయం చేస్తూ.. పార్టీలకు చెందిన నాయకులు గ్రామాలలో మీటింగ్ లు పెడుతూ జనరల్ రిజర్వేషన్లో అగ్రకులస్తులకే సీట్లన కేటాయించడం జరుగుతుందని కొన్నేళ్లుగా ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. ఇలా చేయడం వల్లే ప్రజలు నాయకుల మీద నమ్మకం పోయి ఓటమి పాలవుతున్నారని తెలుపుతూ మైనారిటీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు .

# నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారులు



**కొడంగల్ నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని వికారాబాద్ జిల్లా సాధారణ పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష అధికారులకు సూచించారు. గురువారం , కోడంగల్ నియోజకవర్గ%శీ% బొమ్మరాస్ పేట్ మండలంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష, వ్యయ పరిశీలకులు మనోహర్ రాజులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధతో కలిసి నామినేషన్లకు సంబంధించిన కేంద్రాలను పరిశీలించారు. బొమ్మరాస్ పేట్ రైతు వేదికలో బొమ్మరాస్ పేట్ , దుప్పిచర్ల, మహంతిపూర్, జానకంపల్లి గ్రామపంచాయతీలకు అదేవిధంగా తుంకిమెట్ల రైతు వేదికలో తుంకిమెట్ల, బొట్లవాని తండా, నాగిరెడ్డి పల్లి గ్రామపంచాతీ లకు సంబంధించిన నామినేషన్ల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు షేక్ హాష్మీన్ భాష మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. వ్యయ పరిశీలకులు మనోహర్ రాజు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించని ఎడల గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆయన సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నామినషన్ల కేంద్రాల పరిశీలనలో తహసిల్దార్ పద్మావతి, ఎంపిడిఓ వెంకన్న గౌడ్, రిటర్నింగ్, అసిస్టెంట్ , రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



# తాండూరులో 24 మంది సర్పంచ్ స్థానాలకు 11 మంది వార్డు స్థానాలకు నామినేషన్

## ం-తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్

**తాండూరు నవంబర్ 27 ప్రజా జ్యోతి : -** తాండూరు మండలంలోని 33 గ్రామ పంచాయతీ ఎన్నికలకు జరుగనున్న సర్పంచ్ స్థానాలకు గాను 24 నామినేషన్లు సమర్పించినట్లు తాండూరు మండల ఎంపీడీవో ఎన్నికల అధికారి విశ్వ ప్రసాద్ చెప్పారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 290వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మొదటి రోజు 24 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయగా 11 మంది వార్డు సభ్యులకు అభ్యర్థులుగా నామినేషన్‌లు సమర్పించినట్లు చెప్పారు .తాండూరు మండల పరిధిలో మొత్తం 24 సర్పంచ్, 11 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు అయినట్లు తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు. తాండూరు మండలం అల్లాపూర్ లో 2, అంతారంలో 1, బెల్కటూర్ లో 1, చెన్గేష్పూర్ 3, చిట్టిఘనాపూర్ 1,వీర్సెటీపల్లి 1, జిన్గుర్తి 4, గోనూరు 1,ఐనేల్లీ 1, ఖాంజాపూర్ 1, కోటబాస్ పల్లి 2, కొత్లాపూర్ 1, మల్కాపూర్ 1, నారాయణపూర్ 1, సిరిగిరి పే ట్ 2, వీరారెడ్డిపల్లి 1, మొత్తం 24 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో తెలిపారు. తాండూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైన్ కలెక్టర్ హర్ష చౌదరి, నామినేషన్ల కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎలాంటి ఇబ్బంది జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టినట్లు చెప్పారు.

# బీసీలను నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**- కోట్ల వాసుదేవ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి**

**- బొంగు వెంకటేష్ గౌడ్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** పంచాయతీ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ తగ్గించడంపై రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్ మరియు అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా బీసీలకు పంచాయతీ,విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుంది అని 9వ షెడ్యూల్లో పెట్టి రాజ్యాంగ సవరణ చేయడం మూలంగా ఆ రిజర్వేషన్లు నిలబడతాయి కానీ మీరు జీవో నెంబర్ 9 తీసుకొచ్చి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి ఆ బిల్లు గవర్నర్ కు పంపి సంతకం చేయకుండానే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశారు అది ముమ్మాటికి బీసీల గొంతు కోయడమే అని టిఆర్పి నాయకులు మండిపడ్డారు మండిపడ్డారు. పున్నకైలాస్ నేతకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి మద్దతు నల్గొండ జిల్లా ముద్దుబిడ్డ ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటం నల్లగొండ డిసిసి అధ్యక్ష పదవి ఏఐసిసి ఇచ్చినందుకు దానికి కుట్రపూరితంగా డిసిసి అధ్యక్ష పదవి రద్దు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నటరాజన్ కు వినతిపత్రి ఇవ్వడం చాలా దుర్మార్గం అని టిఆర్పి నాయకులు అన్నారు. పున్న కైలాష్ నేత తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రమే ముఖ్యమని రాష్ట్ర కోసం పనిచేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకున్నా పార్టీ కోసం 30 ఏళ్లుగా కృషి చేశారు అధికారం వచ్చినా 23 నెలలైనా ముఖ్యమంత్రి మీద నమ్మకంతో పార్టీ కోసం పని చేస్తూ వస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర డిసిసి అధ్యక్షుల పదవుల్లో పున్న కైలాష్ నేతకు నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే అది ఓర్వలేని కోమటిరెడ్డి బ్రదర్స్ పున్న కైలాష్ మీద తిరుగుబాటు ఎగురవేస్తున్నారు కైలాస్ నేత మీద ఫిర్యాదులు చేస్తున్నారు ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ సమాజం ఊరుకోకుండా కోమటిరెడ్డి బ్రదర్స్ మీద తిరుగుబాటు ఎగరవేస్తాం. మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలి క్యాబినెట్ నుంచి మీ యొక్క ఏదైతే పోర్ట్ పోలియో ఉందో దానికి మీరు రాజీనామా చేయాలి లేనియెడల అదే నల్గొండ జిల్లాలోని మీ నియోజకవర్గంలో ఎట్లా తిరుగుతారో చూస్తాం. ఈ కార్యక్రమంలో గద్దగూటి స్వామి ముదిరాజ్, కార్యదర్శి ఆలే వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా కిషోర్ గౌడ్ నామినేషన్



**తాండూరు నవంబర్ 27 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కిషోర్ గౌడ్ తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచ ాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామస్తుల మద్దతుతో తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులకు సమర్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, బాలరాజ్ గౌడ్, దేవ్ కుమార్, నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎల్బీనగర్ లో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యాన నిరసన

**కుండే వెంకటేష్, కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షులు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కొమురవెల్లి మల్లన్న దేవస్థానం చైర్మన్ పదవి రెడ్డి కులస్తులకు ఇవ్వడంపై తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ శ్రీకాంత్ చారి విగ్రహం వద్ద కురుమ కులస్తులు ఆందోళనకు దిగారు. కురుమల ఆరాధ్య దైవమైన కొమురవెల్లి మల్లన్న స్వామి చైర్మన్ పదవి కురుమలకు ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ ఈ సందర్భంగా అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోరిగె నర్సింహా, కాల్నే మల్లేష్ రావుల ఐలయ్య కురుమ కోడూరు అశోక్ కురుమ బిక్షం కురుమ మల్లేష్ కురుమ కేమెడీ ఉపేందర్ కురుమ బాలం శ్రీనివాస్ కురుమ కడగంచి నరసింహస్వామి కురుమ మల్లేశం కురుమ మంగ వెంకటేష్ కుర్మా రావుల ఐలయ్య కురుమ కాలే మల్లేష్ కురుమ దండె నరసింహ కురుమ మందుల వెంకటేష్ కురుమ గొరిగి మనోజ్ కురుమ తదితరులు పాల్గొన్నారు

# అల్మాస్గూడ గోల్డ్ విలేజ్‌లో పర్యటించిన ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 27, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్గూడ గోల్డ్ విలేజ్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వారు అల్మాస్గూడ ఓల్డ్ విలేజ్ లోని సమస్యలను గుర్తించి వాటిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కిచ్చెనగారి లక్ష్మారెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి గార్ల ,మున్సిపల్ కమిషనర్ మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించుటకు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బడంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,ఏఈ హరీష్, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లారెడ్డి, బోయపల్లి వెంకటరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పగడాల మురళి, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.